@netifocusnews @focustv

http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || సోమవారం 04, నవంబర్ 2024 || పేజీలు: 04




## రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి



- కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి
- అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళిక
- వరంగల్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వరంగల్ బ్యూరో, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 3:

**నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం** ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ లోని భద్రకాళి ట్యాంక్ బండ్ స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య,సత్య శారదా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పర్యటించారు..అనంతరం భద్రకాళి గుడి ఆవరణలో మిగతా 2లో..



## పాలకుర్తి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డికి సీఎం పరామర్శ

హైదరాబాద్ బ్యూరో, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 3:

**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో** ఇటీవల జరిగిన ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కాలు విరగడంతో గాయాలయ్యాయి..హైదరాబాదులో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం హైదరాబాదులోని బంజారాహిల్స్‌లోని నివాసంలో కోలుకుంటున్న ఝాన్సీ రెడ్డిని ఆదివారం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, హైదరాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి లతో కలిసి సీఎం మిగతా 2లో..



## అందరితో చర్చించాకే నూతన విద్యుత్ పాలసీ

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- యాదాద్రి పవర్ ప్లాంట్‌లో యూనిట్-1 సింక్రనైజేషన్ ప్రారంభం
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

మిర్యాలగూడ/గరిడేపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 03:

**రాష్ట్రంలో త్వరలో నూతన** ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ నిష్ణాతులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలందరి ప్రజాభిప్రాయాలు తీసుకొని అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి యూనిట్-1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని భట్టి మిగతా 2లో..





## ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం

- తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగం
- సీతారామ ఎత్తిపోతలలో అనుమతులు లేకుండానే రూ.1074కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారు: కేటీఆర్

2



## రైతుల ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాటు పూర్తి
- రైతులకు అందుబాటులోకి రానున్న ధాన్యం గోదాములు
- మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-నవంబర్ 3 :

రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగులోని పాల్‌సబ్‌పల్లి రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ మిగతా 2లో..

## విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి



2



## బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్



- హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం
- జూబ్లీహిల్స్ నివాసంలో బీసీ కులగణపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 03:

**స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లకు న్యాయ** పరమైన చిక్కులు తలెత్తకుండా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అందరి ఏకాభిప్రాయం మేర కు తక్షణం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కులగణన సంబంధిత అంశాలపై మిగతా 3లో..

నేటి ఫోకస్ న్యూస్

సోమవారం 04, నవంబర్ 2024

# పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీరెడ్డికి
# సీఎం పరామర్శ





(మొదటి పేజీ తరువాయి..)

పరామర్శించి భరోసా కల్పించారు. పరామర్శకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి ఝాన్సీ రెడ్డి రా వాలని సీఎం ఆకాంక్షించారు. పార్టీని నియోజక వర్గంలో ప్రజల శక్తిగా మార్చాలని కోరారు. నియో జకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమ లు తీరు, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ, పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు తదితర అంశా లపై సీఎం ఝాన్సీ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో చర్చించారు.పథకాలను ప్రజల్లోకి విస్తృతస్థాయిలో తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాలని సూచించారు. శ్రేణులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. త్వరలోనే పాలకుర్తి నియోజకవర్గానికి వెళ్లి ప్రజలను కలుసుకుంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఝాన్సీ రెడ్డి సీఎంకు తెలిపారు.

# అందరితో చర్చించాకే నూతన విద్యుత్ పాలసీ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విలేకరులతో మాట్లాడారు. 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ ద్వారా పూర్తిస్థాయి లో 4వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేస్తామన్నారు. 2028–29 నాటికి రాష్ట్రవ్యా ప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండొచ్చని అంచనాలను రూపొందించామని చెప్పారు. ఇది 2034–35 నాటికి 31,809 మెగావాట్లకు పెరిగే అవకాశముందని అంచనా వేసినట్టు తెలిపారు. రాష్ట్ర పురోభివృద్ధి, వ్యవసాయ, పరిశ్రమ, గృహ అవసరాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలోనూ విద్యుత్ సమస్య రాకుండా పక్కా ప్రణాళికలతో ముందుకుపోతున్నామన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీని ప్రవేశ పెట్టనున్నామని, ఇందుకు తగ్గట్టుగా విద్యుదుత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుతామని చెప్పారు. అంతకుముందు దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు అందించే ర్యాకుల రైల్వే వ్యాగన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వైటీపీఎస్ చైర్మన్ సందీప్‌కుమార్ సుల్తానియా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్టు డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టీపీసీ



సీఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సంక్రాంతి తర్వాత రేషన్‌కార్డులకు సన్నబియ్యం: ఉత్తమ్**

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం అందించనున్నట్టు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దేశంలో ఉన్నతమైన పదవులు చేపట్టి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఉత్తమ్ ఆకాంక్షించారు.

**రూ.7లక్షల కోట్ల అప్పు చేసిన కేసీఆర్: కోమటిరెడ్డి**

రాష్ట్రంలో రూ.7లక్షల కోట్లు అప్పు చేసి మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పడుకుంటే 24గంటలు అందుబాటులో ఉంటూ సీఎం, మంత్రులు తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకుడిగా ఐదుగురు ఎమ్మెల్యేలతో పోరాడి పాద యాత్ర చేసి తెలంగాణ ప్రజల కష్టాలను తెలుసుకున్న వ్యక్తి అన్నారు.

**నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి పరిశీలించారు.

**రూ.5వేల కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం:** రాష్ట్రవ్యాప్తంగా రూ.5వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలో రూ. 200 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలతో కలిసి జరిగిన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రపంచ స్థాయి విధానాలతో అన్ని రకాల సౌకర్యాలు విద్యా విధానాలు అందుబాటులో ఉండేలా వీటి నిర్మాణాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ విద్యార్థులందరూ కూడా ఈ పాఠశాలలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులకు కూడా ఈ పాఠశాలలోనే క్వార్టర్స్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. తాను మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలతో కలిసి ఎస్–ఎల్‌బీసీ దగ్గర సమీక్ష చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.



# విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, నవంబర్ 03:

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములు గు జిల్లా కేంద్రము లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలిక హాస్టల్ ను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్‌లతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ 16సంవత్సరాల తర్వాత పాఠశాల, వసతి గృహాలలో ఉండే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, ఏడు సంవత్సరాల తర్వాత పిల్లలకు అందించే డైట్ చార్జీలను కూడా 40% పెంచడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పేదింటి బిడ్డలు వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే వారి దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ఇంటర్నేషనల్ స్థాయి లో ఒకే చోట అందరి విద్యార్థులకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో విద్యావేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో ముందుకెళ్తుందని తెలిపారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు జీవితంలో ఉన్నత ఆశయాలను వారి కుటుంబ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుకునే లక్ష్యంతో ముందుకెళ్లాలని అన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు అనేక విజయాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను చేదించాలని మంత్రి సీతక్క , స్థానిక మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ మేము వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించామని విద్యార్థులకు గుర్తు చేశారు. వసతి గృహాలలో ఉండి విద్యను అభ్యసించే వారికి ఎన్నో అపోహలు ఉంటాయని కేవలం పేదవారు మాత్రమే వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసిస్తారు కావచ్చు అని ఒక అనుమానంతో ఉంటారని కానీ నిజానికి వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎన్నో విషయాలు అర్థం చేసుకునే స్థాయి ఉంటుందని దాదాపు 500 మంది విద్యార్థులతో కలిసి ఉండటం వారితో వారి కుటుంబ పరిస్థితులను వారి యొక్క గ్రామాల పరిస్థితిలను చర్చించుకోవడం పట్ల సమాజంపై అవగాహన కూడా పెరుగుతుందని ప్రతి విద్యార్థి దశలో వసతి గృహంలో ఉన్న రోజులు మరుపురాని రోజులుగా ఉంటాయని పేర్కొన్నారు. పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని గుర్తు చేసారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ తాను కూడా వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించానని, వసతి గృహాలలో ఉండే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవిత ఆశయాలను నెరవేర్చుకోవడం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచాలని మాట్లాడడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల వారి యొక్క విద్య సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని, వసతి గృహాలలో ఉండే విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను కూడా సాధిస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యం లేదని మంత్రి, ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా త్వరలో జిల్లాలోని వసతి గృహాల్లో వేడి నీటి సరఫరా చేయడం కొరకు సోలార్ వాటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడానికి ఎంపి, ఎంఎల్ఏ నిధుల ద్వారా సమకూరుస్తమని మంత్రి, ఎంపి విద్యార్థినీ లకు హామీ ఇచ్చారు. విద్యార్థినులతో కలసి మంత్రి, ఎంపి, కలక్టర్ మధ్యహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్మదా, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ రెండో రాజధానిగా వరంగల్

(మొదటి పేజీ తరువాయి..)

కలియ తిరుగుతూ మంత్రి ఇరిగేషన్,(కూడా) అధికారులతో చెరువు పూర్తి విస్తీర్ణం చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ప్రవేశించగా ఆలయ ప్రధానార్చకులు పూర్ణకుంభంతో మంత్రి,ఎమ్మెల్యేలను స్వాగతం పలికి అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..ప్రధాన అర్చకులు వేదమంత్రాల మధ్య మంత్రులను ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీ ఇతర ప్రజా ప్రతినిధులను ఆశీర్వదించారు. అనంతరం మాడ విధుల పనుల పురోగతిని మంత్రి పరిశీలించారు. తెలంగాణ రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు.మొత్తం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, పేదలకు కష్టం తెలియకుండా పాలన అందిస్తామని ఆయన అన్నారు. తెలంగాణలో ఇప్పటికే హైదరాబాద్‌లో అభివృద్ధి చెందిన నగరంగా అందరూ చెప్తున్నా.. హైదరాబాద్ కూడా ఇంకా చాలా అభివృద్ధి చెందాల్సి ఉందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. వరంగల్‌ను కూడా హైదరాబాద్‌కు ధీటుగా తెలంగాణకు రెండో రాజధాని అన్న రీతిలో అభివృద్ధి చేస్తామని, ఇతర రాష్ట్రాలకు వరంగల్‌ను ఆదర్శంగా మలుస్తామని అన్నారు. అన్ని రంగాల్లో వరంగల్‌ను అభివృద్ధి చేయడంతో పాటు వరంగల్‌లో ఉపాధి అవకాశాలు పెంచేలా కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.మరోసారి ఎన్నికలు వచ్చే సమయానికి వరంగల్‌ను పూర్తిగా మార్చేస్తామని, దేశంలోని ప్రధాన నగరాలతో పోటీ పడేలా వరంగల్‌ను సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు.



**కేంద్రం అనుమతించడమే తరువాయి..**

"వరంగల్‌ను రెండో రాజధానిగా తీర్చిదిద్దుతాం. అన్ని రంగాల్లో ఔరా అనిపించేలా నగరాన్ని అభివృద్ధి చేస్తాం. యువతకు సొంత నగరంలో ఉపాధి అవకాశాలు లభించేలా అభివృద్ధి చేస్తాం. సరికొత్త పరిశ్రమలను వరంగల్‌కు తీసుకొచ్చి నగరంలో ఉపాధి అవకాశాలను గణనీయంగా పెంచుతాం. అదే విధంగా దశాబ్దాల కాల మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కు అవాంతరాలు తొలిగిపోయాయని, కేంద్రం అనుమతిస్తే ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తుంది. అదే విధంగా భద్రకాళి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తాం. భద్రకాళి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తాం. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. చెరువుపై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తాం" అని మంత్రి పొంగులేటి వివరించారు.



# రైతుల ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ములుగు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)–నవంబర్ 3:

రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రము లోని పాల్ సబ్ పల్లి రోడ్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పిఎస్‌సిఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని, పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో గోదాంలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నారు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని పేర్కొన్నారు. ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాం ల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్రం వ్యాప్తంగా 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని, గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతో పాటు, పనులు అందరికీ ఉపయోగపడే విధంగా ఉండే విధంగా చూసుకోవాలని, చేసే ప్రతి పని అందరికీ ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయంలో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఓ సర్దార్ సింగ్, పిఎస్ సి ఎస్ వైస్ చైర్మెన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టియూసి డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)–నవంబర్ 03:

ఐఎన్ టియూసి టీఎస్ఈఈ 327 యూనియన్ తొర్రూరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం హన్మకొండలోని పల్లా రవీందర్ రెడ్డి భవనంలో తొర్రూరు డివిజన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్,కంపెనీ అధ్యక్షులు పి.మహేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ల అధ్యక్షతన తొర్రూరు డివిజన్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు.తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా కె.భోజలు, కార్యదర్శిగా ధరావత్ సికిందర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగరాజు, కోశాధికారి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, ఆర్గనై సెక్రెటరీలుగా ముని ప్రసాద్, సైదులు, ప్రవీణ్, సతీష్, సురేష్, శ్రీకాంత్ రెడ్డి,సునీల్ కుమార్, రవికుమార్, వీరసోములు, పాషా, జగన్,ఖాజాబీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇనుగాల శ్రీధర్ తెలిపారు. ఎన్నికకు సహకరించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు.



# ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–నవంబర్ 03:

సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ పనుల్లో నిబంధనలు ఉల్లంఘించడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మండిపడ్డారు. అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు,అవినీతి జరిగిందని బురదజల్లిన వాళ్లు.. కాళేశ్వరం మీద కక్షగట్టి రైతుల పొట్టగొట్టినవాళ్లు.. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చజెండా ఊపారంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగం పట్టించినవాళ్లు.. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని నిలదీశారు. సుద్దపూస ముచ్చట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ఒక మీటింగ్‌లో త్వరగా టెండర్లు పిలవాలి అని ఆదేశిస్తారని.. మరో మీటింగ్‌లో ఇదేంటి అంటూ నంగనాచి మాటలు మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఎకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరంపై కమిషన్‌లు వేసి విచారణ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలని నిలదీశారు. ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం అంటూ ట్వీట్ చేశారు.

# ప్రభుత్వాల తలరాత మార్చేది ఉద్యోగులే

- ఉద్యోగుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారిస్తారు
- రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులే కీలక పాత్ర
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 03:**
ప్రభుత్వాల తలరాత మార్చే శక్తి ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు మాత్రమే ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఖమ్మంలో (ఆదివారం) సకల ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆశించినట్లే ప్రజా పాలనలో వారి సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉద్యోగులకు తెలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలు ఉంటాయి, పోతాయి కానీ ఉద్యోగులు 30 ఏళ్ల వరకు విధుల్లో ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపేర్కొన్నారు మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ప్రజలు ప్రభుత్వ అధికారులను గుర్తు పెట్టుకుంటారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ అదికారులది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారిస్తారని.. కానీ కాస్త సమయం కావాలని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాందీ వాగ్దానాలు అమలు చేయడంలో ప్రభుత్వానికి ఉద్యోగులు అండగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులు వన సమారాధనలో పాల్గొన్నారని.. వారికి పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రభుత్వ ఉద్యోగులు సహకారం మరువలేనిదని అన్నారు. తన హయాంలో పని చేసిన అధికారులు ఎంతో మంది దేశ స్థాయిలో ఉన్నత స్థితికి చేరారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఖమ్మం: ప్రభుత్వాల తలరాత మార్చే శక్తి ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు మాత్రమే ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఖమ్మంలో (ఆదివారం) సకల ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆశించినట్లే ప్రజా పాలనలో వారి సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉద్యోగులకు తెలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలు ఉంటాయి, పోతాయి కానీ ఉద్యోగులు 30 ఏళ్ల వరకు విధుల్లో ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపేర్కొన్నారు.





# టీచర్స్ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరగని పోరాటాలు

- విద్యార్థులకు నష్టం జరగకుండా కుల గణన నిర్వహించాలి..
- పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలి..
- ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వత రెడ్డి, సదానందం గౌడ్
- ఎస్టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 03:**
ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎస్టీయూటీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. పర్వత రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ లు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పీఎస్ పాఠశాలలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులకు విధులు కేటాయించడం వల్ల విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. పిఎస్ టీచర్స్ తో పాటు హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లను సర్వేలో భాగస్వామ్యం చేసి పాఠశాలల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి విధిగా మంజూరు చేయాల్సిన డిఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న బిల్లులు, పిఆర్సి ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సి పీ ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ లో రాష్ట్ర జాక్టో నిర్ణయం మేరకు ఎస్టియు సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన, ఇతర సప్లమెంటరీ బిల్లులు ఈ -కుబేరిలో చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్నాయని, ఉద్యోగుల జిపిఎఫ్ బిల్లులు సైతం పెండింగ్ లో పెట్టడం వల్ల ఉపాధ్యాయులకు సకాలంలో డబ్బులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై ప్రభుత్వం ఇంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి, ప్రధాన కార్యదర్శి ఎం యాకూబ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తండాల చంద్రప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.






# దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం

- ఘనంగా సీపీఎం తొర్రూరు మండల ఐదవ మహాసభలు
- జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 03:**
ప్రజల సొమ్మును దేశ సంపదను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గుర్తూరు గ్రామంలో మండల 5వ మహాసభ వై వెంకటయ్య నగర్, పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మ ల ప్రాంగణంలో బొల్లం మమత, మర్క సాంబయ్య, ఉమ్మగాని యాకయ్య, అధ్యక్ష వర్గంగా జరిగిన 5వ మండల మహాసభలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ... పేదల పొట్టలు కొడుతున్నాయని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండటం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజు రోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని వారు విమర్శించారు. పెట్టుబడి దారి అనుకూల ఆర్థిక విధానాలను అమలుపరుస్తూ బిజెపి దేశాన్ని అదోగతి పాలు చేస్తుందని, వారు ఆవేదన వ్యక్తం మోడీ పాలెం పేదల పొట్ట కొట్టి, కార్పొరేట్లకు బొజ్జలు తప్ప పేదల కోసం కాదని వారు అన్నారు. పేదలు నిత్యవసర సరుకుల దారులను అమాంతం పెంచి, అదానికి మాత్రం రుణాలు మాఫీ చేసి వాళ్ళ మెప్పు పొందరని అన్నారు. దేశంలో ప్రజా సమస్యలన్నీ గాలికి వదిలి, ప్రజల్లో చర్చ లేకుండా జమిలి ఎన్నికలు తీసుకువచ్చి ప్రజలను చేసి గందరగోళం చేసి ఓట్లలో భాగమైన వారు అన్నారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ..హామీలు అమలు పరచకుండా వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి 'హైడ్రా' లాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు పరచకుంటే సీపీఎం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభల ప్రారంభ సూచికగా అమరజీవి కామ్రేడ్ పెరమాండ్ల జగన్నాథం స్తూపం దగ్గర పార్టీ సీనియర్ నాయకులు సాయిమల్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, గుణగంటి మోహన్, మండల కార్యదర్శి ఎండి యాకుబ్, డోనక దర్గయ్య, సోమిరెడ్డి, బంధు నారాయణ, తిలక్ బాబు, నక్క సైదులు, బోర స్వామి, జమ్మల శ్రీను, కొమ్మనబోయిన యాకయ్య, వెంకట్ రెడ్డి, మార్క సుధాకర్, పెరమండ్ల మధుబాబు, నజీర్, జితేందర్ రెడ్డి, తాళ్ళ వెంకటేశ్వర్లు, అఫ్జల్ బీ, మనమ్మ, సరోజన, ఎల్లమ్మ, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.



# బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు, హైకో ర్టు తీర్పుల నేపథ్యం, న్యాయస్థానాలు లేవ నెత్తిన పలు అంశాలపై ముఖ్యమంత్రి తన నివాసంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు, దామోదర్, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమ య్యారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని స్పష్టం చేశారు.అందరి అభిప్రాయాల మేరకు వెంటనే బీసీ డెడికేటేడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన రేపటిలోగా ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఇలాంటి కీలకమైన అంశాల్లో ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు ఉండవని, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు.



# ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా తీరని అన్యాయం చేస్తుండ్రు

- కాంగ్రెస్ కమిటీల, కమిషన్ల కట్టుకథలు మానీ ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలి
- మాలల ఒత్తిడికి తలొగ్గి సుప్రీం ధర్మాసన తీర్పును సైతం ధిక్కరిస్తూ మాదిగలకు, ఉపకులాలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇగ యుద్ధమే
- జాతిని సిద్ధం చేసేందుకు చైతన్యం, నిర్మాణం, పోరాటం చేస్తాం

**మహబూబాబాద్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-నవంబర్ 03:**
మహబూబాబాద్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, మహబూబాబాద్ నూతన మండల కమిటీ నిర్మాణ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ఎమ్ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు షగంటి రమేష్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా ఎమ్ఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న మున్నూరుకాపు, ఎమ్ఆర్పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ, ముఖ్య అతిదులుగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే కాలయాపన అన్నట్టు మాలల ఒత్తిడికి తలొగ్గి ముఖ్యమంత్రి, మాటలతో మాదిగలను మభ్యపెడుతూ ఉద్యోగాలు రాకుండా జాతికి ద్రోహం చేస్తున్నారని, ద్రోహం చేస్తున్న వాళ్లకు తగిన గుణపాఠం చెప్పేందుకు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు. సీఎం రేవంత్ రెడ్డినీ నమ్మితే ఎంత ద్రోహం చేస్తాడో మొన్నటికి మొన్న టీచర్ ఉద్యోగాల నియామకాలతో రుజువైందని, ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను కూడా రాకుండా కుట్రలు చేస్తున్నా, మౌనం వహించడం కాదు భవిష్యత్తు తరాల బ్రతుకు కోసం యుద్ధం చెయ్యాల్సిందేనని అందుకు సైన్యాన్ని సమరానికి సమాయత్తం చేసేందుకు నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని వినతి చేశారు. ఈ కార్యక్రమంలో గుగ్గిల్ల పీరయ్య మాదిగ ఎమ్ఎస్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి, ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పేల్లి అనిల్ మాదిగ, ఎమ్ఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య మాదిగ, ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షులు పోలెపాక ఎల్లయ్య మాదిగ, ఎమ్ఆర్పిఎస్ జిల్లా అదికారప్రతినిధి పోల్పాక ప్రవీణ్ మాదిగ, ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షురాలు ఎండీ.రజియా, ఎమ్ఎమ్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ, ఎమ్ఎస్పి, ఎమ్ఎమ్ఎస్ జిల్లా అధికారప్రతినిధి మణెమ్మ మాదిగ, ఎమ్ఎస్పి జిల్లా నాయకులు సంగేపొంగు శ్రీను మాదిగ, దాసరి సంజీవ మాదిగ, పులి సతీష్ మాదిగ, పులి సోమయ్య మాదిగ, అరుణ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

**(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి / నవంబర్ 3:**
మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల బాలుర పాఠశాల కు చెందిన కార్తీక్ గౌడ్, శరత్ కుమార్ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ కబడ్డి పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ఎంపికైనందుకు ఉపాధ్యాయ బృందం అభినందించారు.ప్రిన్సిపల్ సృజన మాట్లాడుతూ.. గురుకులాల్లో చదువుతోపాటు ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లలలో ఉన్న కళలను వెలికితీస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తయారు చేస్తున్నామని ప్రిన్సిపల్ సృజన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ నాగరాజు, లైబ్రేరియన్ సంతోష్, పిఈటి రేవంత్, మరియు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



నేటి ఫోకస్ న్యూస్

సోమవారం 04, నవంబర్ 2024

# వీరశైవ సాహిత్య సదస్సు విజయవంతం






ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) నవంబర్ :3

సదాశివపేట పట్టణంలోని వీరశైవ సమాజం ఎడ్ల బజార్ వారు నిర్వహిస్తున్నటువంటి వీరశైవ సాహిత్య సదస్సు కార్యక్రమంలో భాగంగా ప్రథమంగా పూజ్య గురువులు షట్ స్థల బ్రహ్మ శ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి, శ్రీ వీరేశ్వర శివాచార్య మహాస్వామి, శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ మహాస్వామి , హిరేమట్ మల్లికార్జున స్వామివారు పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమం ప్రారంభించినట్లు సమాజం అధ్యక్షులు గందిగ రాజు అన్నారు. అత్యంత ప్రాచీనమైనటువంటి ధర్మం ఈ వీరశైవ ధర్మం ఈ ధర్మం ముందు తరాలకు అందజేయాలి అన్న గొప్ప సంకల్పంతో వీరశైవ సమాజం ఎడ్ల బజారు వారు ఈ సదస్సును నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, వీరశైవ ధర్మ ప్రచార అధ్యక్షులు జగదేవ్ హీరామట్ అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాచార్య స్వాములు అన్నారు. ఈ సాహిత్య సదస్సులో పత్ర సమర్పణ మరియు ప్రవచన కార్యక్రమం లో భాగంగా

శ్రీ రంజోల్ రాచయ్య స్వామి - వీరసేవ ధర్మ విశిష్టత అనే అంశం పైన ప్రవచనం.

శ్రీ నాగ మల్లయ్య స్వామి- పంచాచారములు బసవపదం అనే అంశం పైన ప్రవచనం.

శ్రీ మడుపతి విశ్వనాథ స్వామి - ఇష్ట లింగ పూజ విశిష్ట అనే అంశంపై పాత్ర సమర్పణ.

జంగం మహేష్ స్వామి సదాశివపేట- వీరశైవ ధర్మ ఆచరణలో యువత పాత్ర అనే అంశం పైన పత్ర సమర్పణ.

శ్రీమతి వీణ- సేవ సాహిత్యంలో స్త్రీ అనే అంశం పైన పత్ర సమర్పణ.

శ్రీ రాజశేఖర్ స్వామి- సర్వజ్ఞ శతకంపై పాత్ర సమర్పణ.

డాక్టర్ శ్రీ మంతయ్య స్వామి- వీరశైవ ధర్మం- శివుని విశిష్టత అనే అంశంపై పత్ర సమర్పణ.

శ్రీ పోలే విశ్వనాథం- అష్టావరణముల విశిష్టత అనే అంశంపై పాత్ర సమర్పణ.

వివిధ అంశాల పైన ప్రవచన కర్తలు ఉపన్యాసలను అందజేయడం జరిగిందని సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ అనిమిశెట్టి జయప్రకాష్ అన్నారు.

ఈ కార్యక్రమం లో సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అపర్ణ శివరాజ్ పాటిల్, వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు అడిగే జగదీశ్వర్, నాయి కోటి రామప్ప, మల్లికార్జున పార్టీ, బాబు పాటిల్, శీల మల్లన్న, సులగంట సిద్దేశ్వర్, కోట గుండప్ప, పాసారం శ్రీనివాస్ , చెదిరి బద్రీనాథ్, జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, వీరసేవ సమాజం ఎడ్ల బజార్ గౌరవ సభ్యులు వీర శైవ ప్రధాన కార్యదర్శి సింగిరి కేరి వినోద్ కుమార్, కోశాధికారి అమ్రాధి రాచన్న, వీర మహేందర్, కశెట్టి రమేష్, సిందోల్ రవి, బికులూరు సురేష్, సింధోల్ వినోద్, హ నిమ్మిశెట్టి రచప్పా బసవరాజ్, శేఖర్, వైద్యనాథ్, లోకేష్, మల్లికార్జున్ సమాజం చౌకిమఠం గౌరవ సభ్యులు మరియు మహిళా మండలి భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సాహిత్య సదస్సులో చివరగా వందన సమర్పణ సిందిరి కేరి వినోద్ కుమార్ వందన సమర్పణ చెబుతూ కార్యక్రమాన్ని ముగించారు.



# భవిత కళాశాలలో దీపావళి వేడుకలు

### విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపడమే తమ లక్ష్యం


### భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట

భవిత కళాశాలలో దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా కళాశాల కరస్పాండెంట్ బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా అమ్మవారికి పూజలు నిర్వహించి, దీపావళి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ దీపావళి పండుగతో అందరి జీవితాల్లో కూడా వెలుగులు వెలగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందన్నారు. భవిత కళాశాలలో ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపడం మా భవిత కళాశాల యొక్క లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

( నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి దయానంద రెడ్డి / నవంబర్ 3 :



పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆదేశానుసారంగా నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన కై ప్రసాద్ మరియు మాజీ ఉపసర్పంచ్ బుస నెల్లి ప్రమీల లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నాగ్సాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం చెక్కులను అందించడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడంతో మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే రోహిత్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగ్సన్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండెం దుర్గేష్, వినోద్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, లక్ష్మీనారాయణ, ఎర్రం రవి, కై రవీందర్, పెంటయ్య, యాదగిరి, యూసఫ్, కురుమ యాదగిరి, ఆనంద్, ఏసోబు, ఆంజనేయులు, రాజు, రమేష్, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గోర్ బంజారాలు ఏకతాటి పైకి రావాలి

### సర్వేలో గోర్ బోలిని ప్రతిపాదించాలి

### లంబాడాకుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ గుగులోతు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్



భారతదేశంలోని గోర్ బంజారా లందరూ ఏకతాటి పైకి రావాలని లంబాడా హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపడుతున్న కుల గణన సర్వేను ఆహ్వానిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రం తో పాటు భారతదేశంలో ని వివిధ రాష్ట్రాలలో గోర్ బంజారా లు ఒకే యాస, ఒకే భాష, ఒకే సంస్కృతి, కలిగి ఉన్నారని తెలంగాణలో లంబాడీలుగా, ఆంధ్ర ప్రదేశ్ లో సుగాలీలుగా, ఇతర రాష్ట్రాలలో ఒక్కో పేరుతో పిలవబడుతున్న బంజారాలందరూ ఏకం కావలసిన రోజు వచ్చిందని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రిజర్వేషన్ను అనుభవిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ మాతృభాషను తెలుగు కు బదులుగా, గోర్ బోలిగా రాయాలని. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో చేరాలంటే గోర్ బోలి నీ ప్రాచీన్యంలోకి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ఉద్యోగులు, తండాలలోని నిరక్షరాశులకు తెలియపరచి ఈనెల 6 నుండి 26 వరకు జరగనున్న సర్వేలో గోరు బోలి గా రాయాలని పిలుపునిచ్చారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన భూమి పూజ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 3



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో రూ. 1.20 కోట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ముందుగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేతో కలిసి ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత ప్రభుత్వాలదని, పదేళ్లు పాలన చేసిన వారు పది నెలల ప్రభుత్వం పై బురద జల్లడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రొహిబిషన్ సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. నల్లమల్ల ప్రాంతం దేశంలోనే పర్యాటక కేంద్రానికి తలమానికమని పుణ్యక్షేత్రాలైన మల్లెల తీర్థం అక్కమహాదేవి గుహలు మద్దిమడుగు ప్రాంతాల్లో భక్తుల సౌకర్యాలతో పాటు ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకమైన శ్రద్ధ ఈ ప్రభుత్వం పెడుతుందన్నారు. గత రెండు రోజుల క్రితం కొల్లాపూర్ నుండి శ్రీశైలం వరకు కృష్ణా నదిలో టూరిజం ఓటును ప్రారంభమైందని ఇటు అచ్చంపేట అటు కొల్లాపూర్ రెండు ప్రాంతాలను టూరిజం అభివృద్ధికి ప్రత్యేకమైనచర్యలు తీసుకుంటామన్నారు. తదుపరి అచ్చంపేట పట్టణంలో రూ. 60 లక్షలతో నూతన గ్రంథాలయ భవనానికి మంత్రి భూమి పూజ చేశారు.

గత పాలకులు ధనిక రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల రాష్ట్రంగా ఈ ప్రభుత్వానికి అప్పుల చిప్ప ఇచ్చిందని, అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, అయినా కూడా 10 నెల ప్రభుత్వం పై ప్రతిపక్షాలు అవాకులు చివాకులు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో అలాగే అచ్చంపేట కొల్లాపూర్ ఇలా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని గత పాలకుల పరిణామాల పర్యాసానమే వారికి తగిన బుద్ధి ప్రజలు చెప్పారన్నారు.

**మిగిలిన రైతులందరికీ రుణమాఫీ...**

ప్రభుత్వం ప్రకటించిన విధంగానే రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు తప్పకుండా రుణమాఫీ జరుగుతుందని మంత్రి జూపల్లి మరోసారి గుర్తు చేశారు. అలాగే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలోనే ప్రారంభమవుతుందని ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. అత్త సొమ్ము అల్లుడు దానం అనే విధంగా ప్రజల సొత్తులు మట్టిపాలు చేసిన ఘనత గత పాలకులది అని విమర్శించారు. వారు చేసింది ఏమీ లేకపోవడంతో ఈ ప్రభుత్వంపై బురద చదువుతున్న ధీరుడు కొన్ని పత్రికలు చానళ్లు బాకా ఊపుతున్నాయని విమర్శించారు.

**నల్లమలను టూరిజం హబ్ గా ప్రకటించాలి.. ఎమ్మెల్యే**

నల్లమలలో 16 పురాతన పర్యాటక కేంద్రాలు ఉన్నాయని ఉమామహేశ్వర క్షేత్రాన్ని తలమానికంగా చేస్తూ టూరిజం హబ్ గా మార్చేలా నల్లమల్ల ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణ రావు త్వరలో ప్రకటించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ కొరారు. అలాగే జాతీయ రహదారి భూతుపూర్ నుండి మద్దిమడుగు వరకు ప్రతిపాదనలు, అలాగే మద్దిమడుగు వద్ద ఉన్న కృష్ణనది హై లేవల్ బ్రిడ్జి ద్వారా పై రెండు తెలుగు రాష్ట్రాల ఇంటర్ కనెక్టివిటీ జాతీయ రహదారి కోసం త్వరలో మంత్రులతో ఢిల్లీ పర్యటన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, డైరెక్టర్లు, ఆలయ అధికారులు, నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, కట్ట గోపాల్ రెడ్డి, కాశన్న యాదవ్, కుందా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సి సి ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి మంత్రి జూపల్లి కృష్ణారావు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 3



ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఆదివారం రోజున నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలోని నడింపల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్ లో రాష్ట్ర ఎక్స్చేంజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి సి సి ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తేమశాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని రై తులు తేమశాతం తక్కువ ఉండేలా చూసుకొని ప్రభుత్వ మద్దతు ధర 7,521 రూ ,పొందాలని తెలిపారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,కేంద్రం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పైన వివక్ష చూపుతోందని అన్నారు,అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిందని, రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని తెలిపారు,ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మకంగా 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతీగా నిలిచిందన్నారు,రైతులను అన్ని విధాలుగా ప్రజా ప్రభుత్వం ఆదుకుంటామని ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కటకం రఘురాం,అధికారులు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరలు, పాల్గొన్నారు..

# డయాగ్నోస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన ఆకుల సురేందర్ రావు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి



రాయపర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎన్ఆర్ లైఫ్ కేర్ క్లినిక్ %డ% డయాగ్నోస్టిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాయపర్తి మండల మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి నయీమ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య , కంది ప్రభాకర్, పోగులకొండ వేణు,రావుల అనిల్ కుమార్, ముద్రబోయిన సుధాకర్, చందు రాముయాదవ్ ,డా. వెంకటేష్, డాక్టర్ యాకమల్లు, డాక్టర్ మహేష్ పాల్గొన్నారు.

# టీటీడీ బోర్డు మెంబర్ నర్సిరెడ్డిని ఘనంగా సన్మానించిన టిడిపి రాంబాబు, లద్ద భానుచందర్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మెంబర్ గా నియమితులైన నర్సిరెడ్డిని టిడిపి రాంబాబు, లద్ద భాను చందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. టీటీడీ బోర్డు మెంబర్ గా నర్సిరెడ్డి నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ శ్రీనివాస్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# సివిల్ సప్లై డిఎం బదిలీపై ఎమ్మెల్యేకు సంబంధం లేదు

### -జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



జిల్లా సివిల్ సప్లై అధికారిని మిర్యాలగూడ నుంచి వనపర్తికి బదిలీ చేయించి తీసుకురావడంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకే ఎమ్మెల్యే మెగా రెడ్డి కృషి చేశారని అంతకంటే ఎలాంటి చేతివాటం ప్రదర్శించలేదని జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు ముక్తకంఠంతో ఖండించారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు తేనేటి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలను వెల్లడించారు. ఖిల్లా గణపురం మండల మాజీ ఎంపీపీ తో పాటు మరికొందరు నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. జిల్లాలో వరి ధాన్యం అధికంగా పండడంతో సమర్థులైన అధికారులను తీసుకురావాలని తాము చేసిన విజ్ఞప్తి మేరకు మిర్యాలగూడ నుంచి వనపర్తి జిల్లాకు జిల్లా సివిల్ సప్లై అధికారిని బదిలీపై తెచ్చారని తెలిపారు. అందుకు విరుద్ధంగా టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోపణలు అంటగడుతూ ప్రజలను గందరగోళపరిచే విధంగా మాట్లాడడం సరికాదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అండదండలతో అధికారులతో డబ్బులు తీసుకుని బదిలీలు చేయించడం పోలీసు ఇన్స్పెక్టర్లను బదిలీ చేయించి పైరవీలు చేయడం వారికే చెల్లిందన్నారు. ఎమ్మెల్యే పై ఆరోపణలు చేసే వారిని వదిలి పెట్టబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ రమేష్, జగన్, రఘు, నందు పాల్గొన్నారు.

# యాపర్లలో ఘనంగా సరస్వతీ విగ్రహా ప్రతిష్ట

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతీ విగ్రహావిష్కరణ ఆదివారం వేదపండితుల అధ్వర్యములో ఘనంగా నిర్వహించినట్లు గెజిటెడ్ హెడ్మాస్టర్ పలుసా శంకర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా హోమం,నవగ్రహ పూజల అనంతరం విగ్రహప్రతిష్ట నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహంఏర్పాటు చెయ్యడం పట్ల సుదీర్ రెడ్డి, శ్రీహరిరెడ్డి వారి తండ్రి నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నరేందర్ రెడ్డి, బాబు స్వరాజ్యం రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ, మన్నెం, వినోద్, ఉపాధ్యాయులు.వెంకటేశ్వర్లుమొహినోద్దీన్, ఈశ్వర్ రెడ్డి, రమేష్, శివాని,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐఎన్ టియూసి డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 03

ఐఎన్ టియూసి టీఎస్ఈఈ 327 యూనియన్ తొర్రూరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం హన్మకొండలోని పల్లా రవీందర్ రెడ్డి భవనంలో తొర్రూరు డివిజన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్,కంపెనీ అధ్యక్షులు పి.మహేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ల అధ్యక్షతన తొర్రూరు డివిజన్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు.తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా కె.భోజలు, కార్యదర్శిగా ధరావత్ సికిందర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగరాజు, కోశాధికారి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, ఆర్గనై సెక్రెటరీలుగా ముని ప్రసాద్, సైదులు, ప్రవీణ్, సతీష్, సురేష్, శ్రీకాంత్ రెడ్డి,సునీల్ కుమార్, రవికుమార్, వీరసోములు, పాషా, జగన్,ఖాజాబీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇనుగాల శ్రీధర్ తెలిపారు. ఎన్నికకు సహకరించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

హనుమకొండ(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 03



మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సుజాతల కుమార్తె డాక్టర్ నికిత రెడ్డి డాక్టర్ అవినాష్ రెడ్డిల వివాహ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదివారం వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,బ్లాక్ మండల అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కాందాడి అశోక్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ నర్కుటి గజానంద్, కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోత్కూరి రవీంద్ర చారి, జక్కుల రాంరెడ్డి, నాయకులు నల్లపు రాజు, మల్లారెడ్డి, లాక్యా నాయక్, దీకొండ మధు గౌడ్, అభిరామ్, జాటోత్ సంతోష్, మేఘ్య నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.